

# నవభూమి హైదరాబాద్

12 మార్చి ,2025 బుధవారం|పేజీలు:5

www.epaper.navabhoomi.in


## 2 నెలల్లో ఆర్‌ఆర్‌ఆర్ పనులు

- రెండున్నరేళ్లలో మామునూరు విమానాశ్రయం
- కేంద్ర మంత్రులు గడ్కరీ, రామ్మోహన్ హామీలు
- అనర్హత భయంతోనే అసెంబ్లీకి కేసీఆర్
- బీఆర్ఎస్ ఇక గతమే.. మరో పదేళ్లు రేవంతే
- సీఎం ఢిల్లీలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)కు సంబంధించిన పెండింగ్ అంశాలను పూర్తిచేసి, పనులను ప్రారంభించేలా చూస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడులను వేర్వేరుగా కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. ఆయా పనులను వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ..భేటీల వివరాలను వెల్లడించారు. ఆర్ఆర్ఆర్‌కు కేంద్ర మంత్రివర్గ ఆమోదం లభించేలా చూడాలని గడ్కరీని కోరినట్లు వివరించారు. "ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి గత ఏడాది డిసెంబరు 27న రూ.7,100 కోట్లతో ఐదు ప్యాకేజీలుగా టెండర్లను పిలిచారు. అటవీ అనుమతులను వేగవంతం చేయాలని, ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయాలని గడ్కరీని కోరాం. చౌటుప్పల్-అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి మీదుగా నిర్మిస్తున్న దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాలని విన్నవించాం" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

### హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్

"హైదరాబాద్-శ్రీశైలం 187 కిలోమీటర్ల రహదారిలో అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా 62 కిలోమీటర్ల ఎలివేటెడెట్ కారిడార్ నిర్మించాలి. అటవీ ప్రాంతం కావడంతో అనుమతుల్లేక ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదు. ఈ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలివేటెడ్ కారిడార్ సౌకర్యవంతంగా ఉంటుంది" అని గడ్కరీని కోమటిరెడ్డి కోరారు. ఎలివేటెడ్ కారిడార్‌తోపాటు.. సోమశిల కేబుల్ బ్రిడ్జికి టెండర్లను ఆహ్వానించేందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. "పర్వతమాల కింద తెలంగాణకు ఎటువంటి ప్రాజెక్టులు లేవు. ఈ నేపథ్యంలో.. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రెండు కిలోమీటర్లు, భువనగిరి కోటకు కిలోమీటరు, నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండకు రెండు కిలోమీటర్లు, నాగార్జునసాగర్ ఆనకట్ట మీదుగా నాగార్జునకొండను కలుపుతూ ఐదు కిలోమీటర్లు, మంథనిలోని రామగిరి కోటకు రెండు కిలోమీటర్ల రోప్‌వే ప్రాజెక్టులను మంజూరు చేయాలి" అంటూ కేంద్ర మంత్రికి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ-సేతుబంధు పథకం కింద రూ.887.45 కోట్ల విలువైన 12 రహదారి పనులను మంజూరు చేయాలని, దీనిపై గత ఏడాది జూన్ 16న ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి లేఖ రాశారని కోమట్‌రెడ్డి గుర్తుచేశారు. అవి పెండింగ్‌లోనే ఉన్నాయని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో సేతుబంధన్ పథకం కింద ప్రతిపాదిత 12 ప్రాజెక్టులు మంజూరు చేయాలని గడ్కరీని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన జాతీయ రహదారి ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ విపరీతంగా ఉందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దానిని ఆరులేన్లుగా విస్తరించాలని కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనికి గడ్కరీ స్పందిస్తూ.. రెండు ప్యాకేజీలుగా మచిలీపట్నం వరకు ఈ రహదారిని విస్తరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం మంజూరు చేయడంపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణ కోసం రూ.205 కోట్లను మంజూరు చేశామని వివరించారు. 15 రోజుల్లో భూసేకరణ పూర్తవుతుందని చెప్పారు. రెండున్నరేళ్లలో విమానాశ్రయాన్ని పూర్తిచేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని వెంకటరెడ్డి తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. అనర్హత వేటు పడుతుందనే భయంతోనే కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అనేది గతం అని.. బ్రహ్మదేవుడు దిగి వచ్చినా.. ఆ పార్టీని కాపాడలేరన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తానని కేసీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "కేసీఆర్ ఒక అంశాన్ని ఎత్తి చూపితే.. మేం పది అంశాలను సభ ముందు పెడతాం. దళిత ముఖ్యమంత్రి మొదలు.. ఎన్నో హామీలను కేసీఆర్ గంగలో కలిపేశారు. అసెంబ్లీలో వాటన్నింటినీ ఎండగడతాం" అని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటూ బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారని, ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అభ్యర్థులను నిలబెట్టకుండా.. బీజేపీకి ఓట్లు వేయించారని మండిపడ్డారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని.. మరో

## పాతబస్తీలో 30 కిలోల గంజాయి పట్టివేత

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మార్చి 11:** గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయానే విశ్వసనీయ సమాచారం అందడంతో ఓ ఇంటిపై దాడి చేసినట్లు టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు తెలిపారు. అదనపు డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాంపూర్‌కు చెందిన మహమ్మద్ యాసిన్ అధిక ఆదాయం పొందడానికి గంజాయిని సరఫరా చేస్తూ తప్పించుకు తిరుగుతున్నాడు. జైలుకు వెళ్లిన పద్ధతి మార్చుకోకుండా తన వ్యవహారాన్ని కొనసాగిస్తున్నాడు. ఇటీవల జైలు నుంచి విడుదలై హైదరాబాద్ హుస్సేనీ ఆలంలోని ముర్గీచౌక్‌లో నివాసం ఉంటున్నాడు. ఇక్కడ ఒక సెలూన్‌ను లీజుకు తీసుకుని జీవనోపాధి పొందుతున్నట్లు అందరిని నమ్మించాడు. సెలూన్ ద్వారా వచ్చే ఆదాయం సరిపోక పోవడంతో తిరిగి గంజాయి సరఫరా ప్రారంభించాడు. తన పాత సహచరులు ఒడిశా రాష్ట్రానికి చెందిన గోపాల్, ఉత్తమ్‌లతో కలిసి అక్కడ 30 కేజీ ల గంజాయిని కొనుగోలు చేసి నగరానికి వచ్చారు. గంజాయిని ధూల్‌పేట్ ప్రాంతానికి చెందిన కిషన్ అనే వ్యక్తికి విక్రయించేందుకు సిద్ధం చేసుకున్నారు. వీరి వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు హుస్సేని ఆలం పోలీసులతో కలిసి నిందితుని ఇంటిపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో 30 కేజీల గంజాయితోపాటు యాసిన్, గోపాల్, ఉత్తమ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మరో నిందితుడు కిషన్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి 4 సెల్ ఫోన్‌లు, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశం లో సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్ సైదాబాబు, హుస్సేనిఆలం ఇన్‌స్పెక్టర్ సురేందర్, ఎస్ఐలు పి సాయిరాం, ఎం మధు పాల్గొన్నారు

### అరిష్టాలు తొలగిపోతాయని
## పంచలోహ విగ్రహాల చోరీ



**ఎస్ఆర్‌నగర్ నవభూమి ప్రతినిధి, మార్చి 11:** అరిష్టాలు తొలగిపోతాయని.. పంచలోహ విగ్రహాలను ఓ ఇద్దరు మహిళలు చోరీ చేశారు. ఈ విగ్రహాల చోరి కేసును ఎస్ఆర్ నగర్ పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. భక్తుల రూపంలో వచ్చిన ఇద్దరు మహిళలు తమ మాటలతో అర్చకుడిని బోల్తా కొట్టించి దేవుళ్ళను ఎత్తుకెళ్లారు. సీసీటీవి ఫుటేజ్‌లో లభ్యమైన వీడియో దృశ్యాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి ఆ మహిళా దొంగల్ని అరెస్ట్ చేసి వారి నుంచి పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. ఏసీపీ వెంకటరమణ, ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డీఐ ఎం గోపాల్, డీఎస్సై సూరజ్‌తో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎస్ఆర్ నగర్ సమీపంలోని గురుమూర్తినగర్‌లోని శ్రీ వినాయక టెంపుల్‌కు ఈనెల 8వ తేదీ ఉదయం బంజారాహిల్స్ ఎన్‌బీటీ నగర్‌కు చెందిన స్వర్ణలత(29), పావని(26)లనే ఇద్దరు మహిళలు భక్తుల వేషంలో వచ్చారు. గర్భగుడిలో పూజలు చేసిన అర్చకుడు నవీన్ కుమార్ తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచి పెడుతుండగా.. అదునుచూసి శివపార్వతుల పంచలోహ విగ్రహాలను స్వర్ణలత, పావని కాజేశారు. వెంట తెచ్చుకున్న చేతి సంచిలో పంచలోహ విగ్రహాలను వేసుకుని అక్కడి నుంచి ఉడాయించారు. కొద్ది సేపటి తర్వాత గర్భగుడిలోకి వెళ్లిన అర్చకుడికి అక్కడ దేవుళ్ళు కనిపించలేదు. ఆలయ ఈఓ నరేందర్ రెడ్డికి చెప్పగా ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు గుడిలోని సీసీటీవి ఫుటేజ్‌ను పరిశీలించారు. ఇద్దరు మహిళలు భక్తుల్లా వచ్చి ఈ చోరీకి పాల్పడినట్లు గ్రహించారు. ఎన్‌బీటీ నగర్‌కు చెందిన స్వర్ణలత, పావనిలే చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలడంతో మహిళలిద్దర్నీ అరెస్ట్ చేసి.. వారివద్ద నుంచి పంచలోహ శివపార్వతుల విగ్రహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. అరిష్టాలను అరికట్టేందుకే ఆది దంపతుల్ని ఎత్తుకెళ్ళాం గడిచిన రెండేళ్లలో స్వర్ణలత ఇంట్లో వరుసగా నలుగురు మరణించారు. తల్లిదండ్రులతో పాటు ఆమె ఇద్దరు సోదరులు వెంటవెంటనే చనిపోవడంతో ఇంటికేదో అరిష్టం ఉందని.. అందుకే ఇంటికి కీడు జరుగుతుందని స్వర్ణలత భావించింది. నిత్యం పూజలందుకునే మహిమాన్వితులైన ఆదిదేవుళ్లను గుడిలో నుంచి కాజేసుకుని ఇంటికి తెచ్చుకుని.. ఇంట్లో పెట్టుకుంటే అరిష్టాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయని భావించి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో మహిళా దొంగలు వెల్లడించారు. పట్టుబడ్డ ఈ ఇద్దరు మహిళలకు గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని ఏసీపీ వెంకటరమణ పేర్కొన్నారు. దేవాలయంలోని పంచలోహ విగ్రహాల చోరి కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన పోలీసులను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

### కుమారుడికి విషమిచ్చి.. కుమార్తెకి ఉరివేసి..
## హబ్సిగూడలో భార్యాభర్తలు బలవన్మరణం



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, మార్చి 11:** ఇద్దరు పిల్లలకు విషమిచ్చి చంపిన తర్వాత ఆ దంపతులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై వారి బంధువులు సోమవారం రాత్రి ఫోన్ చేసి సమాచార అందించారని ఓయూ పోలీస్ స్టేషన్ సీఐ రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ సమాచారం అందుకుని ఇంటికి వెళ్లి చూడగా నలుగురు మృతి చెంది ఉన్నారని, అనుమానస్పద మృతులుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులే చంద్రశేఖర్ రెడ్డి , కుటుంబ సభ్యుల ఆత్మహత్యకు కారణమని, ఇద్దరు పిల్లలను హ్యాంగ్ చేసి వారు చనిపోయిన తరువాత భార్య భర్తలు హ్యాంగ్ చేసుకున్నారని ఆయన తెలిపారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి నష్టపోయిన చంద్రశేఖర్ రెడ్డి.. తరువాత ప్రైవేట్ కాలేజీలో లేచ్చరర్ గా ఉద్యోగం చేశారు. ఆరు నెలల క్రితం ఉద్యోగం మానేసి ఖాళీగా ఉన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, ఆయన భార్య కవిత ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ చూస్తే ఫైనన్సియల్‌గా వెల్ సెటిల్డ్ అని, రూ. 5 లక్షలు కావాలంటూ చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను అడిగారని, వారు ఇస్తామని చెప్పారని.. భార్య కవిత ఆర్థిక ఇబ్బందులు గురించి తన కుటుంబ సభ్యులకు చెప్పలేదన్నారు. భార్య భర్తల మధ్య ఎలాంటి గొడవలు లేవని, సూసైడ్ నోట్‌లో ఆర్థిక ఇబ్బందులే కారణమని ఉందన్నారు. కవిత తల్లిదండ్రులు, చంద్రశేఖర్ తల్లి దండ్రుల నుంచి స్టేట్‌మెంట్స్ రికార్డు చేశామన్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తామని సీఐ రాజేందర్ తెలిపారు. గతంలో కుటుంబ సభ్యులకు అప్పులు ఉన్నాయని చెప్పారు

## వివాహ మహోత్సవానికి హాజరు కావాలని తిరుపతిరెడ్డికి ఆహ్వాన పత్రిక



**కూకట్‌పల్లి, మార్చి 11,(నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతిరెడ్డి ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన సత్యం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూన భరత్ గౌడ్ వివాహ మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన రవీందర్ గౌడ్, కూన శరత్ గౌడ్, కొడాలి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో పవర్ బోర్లకు మరమ్మతులు: బిఆర్ఎస్ నేత రామ్ యాదవ్




**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ లోని అన్ని కాలనీలలో వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని బిఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాము యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో రెండు బోర్లు పాడైపోయాయని దానివల్ల కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని కాలనీవాసులు ఆయన దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన రాము యాదవ్ తన సొంత ఖర్చులతో పవర్ బోర్ల కు మరమ్మతులు చేయిస్తా అని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, బైరు అనిల్, కాటం రాజు, శ్రీనివాస్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల సుభాష్ నగర్‌లో అగ్ని ప్రమాదం

### ప్లాస్టిక్ ట్రేలు ఉండే గౌడ్లలో ఒక్క సారే ఎగిసిపడిన మంటలు- సకాలంలో మంటలార్పిన ఫైర్ అధికారులు - సిబ్బంది

**కుత్బుల్లాపూర్ - మార్చి 11:(నవభూమి ప్రతినిధి)** ప్లాస్టిక్ ట్రేలు ఉండే గోడౌన్ లో ఒక్కసారిగా అంటుకున్న మంటలు.చుట్టూ పరిసరాల్లోదట్టంగా అలుముకున్నపొగ.భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు పోలిసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు,ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపు చేస్తున్న అగ్ని మాపక సిబ్బంది.పూర్తిగా అదుపులోకి వచ్చిన మంటలు రెండు వాహనాలు అగ్నికి ఆహుతికి బూడిదయ్యాయి. ఎలాంటి ప్రాణం నష్టం జరుపుకోవడం పోలీసులు ఉపిరి పీల్చుకున్నారు





# ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

- కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 11:** మాదాపూర్ డివిజన్ పరిధిలో గల జైన్ అపార్టుమెంట్, మై స్కేప్ అపార్టుమెంట్లలో స్థానికంగా నెలకొన్న సమస్యలను జిహేచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారులు, కాలనీ సభ్యులతో కలిసి కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధ్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని అన్నారు. నూతనంగా నిర్మించాల్సిన సీసీ రోడ్ల పనులను స్థానికులు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన నీటితో దుర్గం చెరువు కళకళలాడాలి

- మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలి
- జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబరితి ఆదేశం



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 11:** ఐటీ జోన్ ప్రాంతంలో అత్యంత కీలకమైన దుర్గం చెరువును స్వచ్ఛమైన నీటితో కళకళలాడేలా తీర్చిదిద్దాలని బల్దియా కమీషనర్ ఇలంబరితి స్పష్టం చేశారు. చెరువులోకి చేరే మురుగు నీటికి పూర్తిగా అడ్డుకట్ట వేసి వర్షపు నీరు వచ్చేలా పూర్తిస్తాయి వ్యవస్థను అభివృద్ధిపరచాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని దుర్గం చెరువును జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి, జలమండలి ఎస్ఎన్డీపీ విభాగాల అధికారులతో కలిసి గ్రేటర్ కమీషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జలమండలి చేపట్టనున్న మురుగునీటి డైవర్షన్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఎస్ఎన్డీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న వరద నీటి పైప్ లైన్ పురోగతిని ఆయన పరిశీలించారు. అనంతరం బల్దియా కమీషనర్ ఇలంబరితి మాట్లాడుతూ మురుగనీటిని దారి మళ్లించేలా పటిష్టమైన డ్రైనేజీల నిర్మాణానికి సమర్ధవంతమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులోనూ మురుగునీటి పరిమాణాన్ని తట్టుకునేలా తగినంత మోతాదులో పైపుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. వర్షపు నీరు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పైపులైను ద్వారా చెరువులోకి చేరేలా పటిష్టమైన నాణ్యమైన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. దుర్గం చెరువులో పరిశుభ్రమైన జలాలు నింపి ఆహ్లాదకరమైన పరిసరాలను నగర ప్రజానీకానికి అందించేలా పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని కమీషనర్ తెలిపారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జోనల్ కమీషనర్, సంబంధిత విభాగాల అధికారులను బల్దియా కమీషనర్ ఇలంబరితి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల మీద దాడులు చేస్తే సహించేది లేదు

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్






**కూకట్‌పల్లి, మార్చి 11, (నవభూమి ప్రతినిధి) :** దేవాలయాల మీద దాడులు చేస్తే సహించేది లేదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ లో ఉన్న శివాలయం లో శివ లింగాన్ని చెప్పు కాళ్లతో తొక్కి హిందూ మనోభావాలను విశ్వాసాన్ని దెబ్బ తిసిన దుర్మార్గులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉదయం 6 గంటలకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను వారి నివాసం దగ్గర పోలీసులు అక్రమ అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ శివాలయం మీద జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండించారు. ధర్నాకు పిలుపునిచ్చిన బీజేవైఎం బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలకు బానిసై మతిస్థిమితం లేకుండా దొంగతనానికి పాల్పడినట్లుగా పోలీస్ అధికారులు చెప్పడం సిగ్గుచేటన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న ప్రతి దాడిలో ఒక కుట్ర కోణం కనపడుతున్నా కూడా పోలీసులు మత్తు పదార్థాలు, మతిస్థిమితం లేకుండా అని చెప్తూ నిందితులకు వత్తాసు పలకడం బాధాకరమైన విషయం అన్నారు. శివలింగం మీద చెప్పులతో తొక్కుతూ దొంగతనానికి పాల్పడిన నిందితుల పేర్లను వెంటనే బయటపెట్టాలని అలాగే వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవని పోలీస్ యంత్రాంగాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు మహేందర్, పున్నారెడ్డి, సంతోష్, శివ, రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

# హిందు దేవాలయాపై దాడులు చేస్తే ఏమాత్రం సహించేది లేదు

## శివాలయంలో దొంగతనం చేసి,చెప్పులతో కొట్టిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి





**కుత్బుల్లాపూర్ - మార్చ్: (నవభూమి ప్రతినిధి)** హిందు దేవాలయాలపై దాడులు చేస్తే, ఏంతో మాత్రం సహించేది లేదని మాల్కాజిగి ఎంపి ఈటేల రాజేందర్ హెచ్చరించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో లోని రంగారెడ్డి నగర్ డివిజన్ లోని గాంధీనగర్ లో శివాలయం లో ముస్లిం ల యువకులు దొంగ తనం చేయడంతో పాటు, చేపుతో శివుని కొట్టడం హిందు సమాజానికి అవమానం అన్నారు. హిందు దేవాలయాల్లో దాడులు చేసి, భీభత్సం సృష్టించి దొంగతనాలకు పాల్పడిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఈటేబుల్ హెచ్చరించారు. రంగారెడ్డి నగర్ లో శివాలయం లో దొంగతనం తో పాటు, చెప్పులతో శివుని విగ్రహం పై కొట్టారన్నా సమాచారం తెలుసుకున్న ఈటేల రాజేందర్ సంఘటన శివాలయంను సందర్శించారు. పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈటేబుల్ తో పాటు, బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు నందనం దివాకర్, శ్రీనివాస్ శేఖర్ యాదవ్ గౌడ్ తో బిజేపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# స్నేహితుని కుటుంబానికి రూ.30 వేలు అందజేత

**ఏన్కూరు, నవభూమి,మార్చి 11:** ఆపదలో ఉన్నతోటి స్నేహితుడి కుటుంబానికి మంగళవారం 30 వేలు ఆర్థిక సహాయాన్ని చిన్ననాటి స్నేహితులు అందించి తమ సహృదయాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని టీఎల్ పేట గ్రామానికి చెందిన తాళ్లూరి శ్రీనివాస్ కూతురు మణితేజ బ్రెయిన్ స్ట్రోక్తో గత కొన్ని రోజుల క్రితం చనిపోయింది. కష్టాలలో ఉన్న తన స్నేహితుడిని ఆదుకునేందుకు 1991, 92 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తోటి మిత్రులు ముందుకు వచ్చారు. వారంతా కలిసి 30 వేల రూపాయలు, బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గూండా బాబు, కొంగర చంద్రయ్య, వరదబోయినబాబు, నెమ్మికంటి శ్రీను పాల్గొన్నారు

# టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎండి సలీమ్ పాషా

- ప్రగతి రిసార్ట్స్‌లో జరిగిన జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక
- జర్నలిస్టుల గొంతుకగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- జిల్లా అధ్యక్ష ఎంపిక పట్ల పలు ప్రెస్ క్లబ్ సభ్యుల అభినందనలు



**కూకట్ పల్లి, మార్చి 11, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి సలీమ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం శంకర్ పల్లి మండలం పొద్ద టూర్ గ్రామ పరిధిలో గల ప్రగతి రిసార్ట్స్ లో టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మహాసభలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎండి సలీమ్ పాషా ఎన్నికయ్యారు. 2000 సంవత్సరం నుండి వార్త, నమస్తే తెలంగాణ, సూర్యపత్రికలలో రిపోర్టర్‌గా పనిచేసి ప్రస్తుతం మన తెలంగాణ పత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. యూనియన్‌లో రాష్ట్ర, జాతీయ కౌన్సిల్ సభ్యునిగా, సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యునిగా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి బీకాం, బీసీజే,ఎల్ ఎల్ బి,ఎల్ఎల్ఎం, కాకతీయ యూనివర్సిటీ నుండి ఎంసిజే పూర్తి చేసిన సలీమ్ పాషా విద్యార్థి ఉద్యమ నేతగా, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. వైజ్ మెన్ లాంటి స్వచ్ఛంద సంస్థలలో సైతం సెంట్రల్ ఇండియా రీజన్‌లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉండటంతో సలీమ్ ను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా..**
**సలీమ్ పాషా**

తనను రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి, మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ కి, జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి కి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ కి,ప్రధాన కార్యదర్శి రాం నారాయణ కి, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికవ్వటానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



అభినందనల వెల్లువ.. జిల్లా యూనియన్ నూతన అధ్యక్షుడిగా సలీమ్ పాషా ఎన్నిక పట్ల జిల్లాలోని పలు నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ ల తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ బి నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య, శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి మల్లికార్జున్, జిలానీలు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

- మియాపూర్ లో వైభవంగా అమ్మవారికి పూజలు
- పూజలు చేసిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 11:** మియాపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ లో గల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మహంకాళి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాల్లో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో మాజీ కౌన్సిలర్ రాంచందర్ ముదిరాజ్, నాయకులు మోహన్ ముదిరాజ్, గంగాధర్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మహేందర్, తిమ్మరాజు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందువులపై దాడులు చేస్తే సహించేది లేదు

## ధర్నా చేస్తున్న బిజెపి, హిందూ వాహిని, బజరంగ్ దళ్ హిందూ బంధువుల అరెస్టు

- శివాలయంలో అభరణాలు దొంగిలించిన మైనార్టీ యువకులను కఠినంగా శిక్షించాలి డిమాండ్ చేస్తు ధర్నా - అరెస్టు
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో గుళ్ళు, గోపురాలపై దాడులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 11:(నవభూమి ప్రతినిధి)** గాంధీనగర్, రంగారెడ్డి నగర్ డివిజన్ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో శివాలయం నందు ఇద్దరు ముస్లిం యువకులు దొంగతనం నేపతో గుళ్లో ఆభరణాలను దొంగలించడమే కాకుండా శివుడి లింగంపై చెప్పులతో ఎక్కి తొక్కడం హిందువుల మనోభావాలు దెబ్బతీయటమే కాకుండా ఈరోజు ఉదయం పోలీస్ అధికారులు నిందితులను అరెస్టు చేశామని ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు నిందితుల పేర్లు చెప్పడానికి ఎందుకు వెనకంజ వేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో గుళ్ళు గోపురాలపై ఒక వర్గం వారు పదేపదే దాడులు చేస్తున్న ప్రభుత్వం మెతక వైఖరి కారణమని హిందువులపై దాడులను జరగకుండా చూడాలని, దోషులను కఠినంగా శిక్షించాలని శివాలయం దగ్గర ధర్నా చేస్తున్న బిజెపి, హిందూ వాహిని, బజరంగ్ దళ్ హిందూ బంధువులను అరెస్టు చేసి కూకట్పల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు.. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, జయశంకర్ గౌడ్, చందు, రంగంపేట సతీష్, జస్వంత్ ,నరేష్ చిన్న, శ్యామ్ కిరణ్, శ్రీనాథ్, నగేష్, షణ్ముఖ్, మధు గౌడ్, శ్యామ్ , రాము, లడ్డు ప్రతాప్, జీవన్, ధీరజ్, పులి రాజు, లాన, అరుణ్, ఈశ్వర్ రెడ్డి, రామ్ పటేల్, మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.నిన్న గాంధీనగర్, కుత్బుల్లాపూర్ లో శివాలయం నందు ఆభరణాల దొంగతనం శివుడు విగ్రహాన్ని చెప్పులతో తొక్కిన ముష్కర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇందు గుళ్ళు ధర్మంపై దాడులను అరికట్టాలని నిరసన కార్యక్రమం చేయగా అరెస్టు పోలీసులు అరెస్టు చేశారు.

# ఐఎన్టీయూసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా ఫణింద్ర కుమార్ కోకిలిగడ్డ





**కూకట్‌పల్లి, మార్చి 11, (నవభూమి ప్రతినిధి) :** ఐఎన్టీయూసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా ఫణింద్ర కుమార్ కోకిలిగడ్డ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి తెలియజేశారు. ఎంతో బాధ్యత గల పదవి కాబట్టి బాధ్యతతో పని చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఫణింద్ర కుమార్ కోకిలిగడ్డ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి భాధ్యతలు అప్పగించిన ఐఎన్టీయూసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరి కి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంత పెద్ద బాధ్యత నాకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి కలిసి ఆశీర్వదించమని కోరారు. తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుని కలిసిన వారిలో 114 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైకల్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్, రాకేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపోయిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సహకారం అందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, మార్చి 11, (నవభూమి ప్రతినిధి) :** ఎవియేషన్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న ఓ ప్రైవేట్ కోచింగ్ సెంటర్ ను నమ్మి కొందరు గ్రామీణ ప్రాంతా విద్యార్థులు మోసపోయారు. దీంతో గత నెల 22న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆశ్రయించి సమస్యను తెలియజేశారు. దీంతో ఆయన విద్యార్థుల దగ్గర నుంచి వివరాలు తెలుసుకుని, సదరు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ యజమానిని పిలిచి డబ్బులు తీసుకొని అవకాశాలు కల్పించకపోగా వారిని మోసం చేసినందుకు విద్యార్థులకు క్షమాపణ చెప్పి వారి దగ్గర నుంచి తీసుకున్నటువంటి డబ్బులను తిరిగి ఇచ్చేయాలని తెలియజేశారు. సదరు యజమాని 50% డబ్బులు తిరిగి ఇవ్వడానికి అంగీకరించి మంగళవారం విద్యార్థులకు చెల్లించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులందరూ చదువుకుని మంచి ఉద్యోగంలో స్థిర పడదామని ఎంతో ఆశతో అప్పు చేసుకొని మరి ఫీజులు కడితే, తెలియని ప్రాంతంలో మోసపోయామని గ్రహించి బాధపడుతున్న సమయంలో పెద్దన్న లాగా మా సమస్యపై స్పందించి మాకు న్యాయం చేసినందుకు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. వారు చేసినటువంటి ఈ సహాయానికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టించి వారి తిరుగు ప్రయాణానికి సహకరించారు.



# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన స్పెషాలాఫీసర్ సాయినాథ్

■ ఎల్ఆర్ఎస్‌పై ప్రభుత్వం ఇచ్చిన రాయితిని డబ్బులు చేల్లించి సద్వినియోగం పర్చుకోవాలి

**కుత్బుల్లాపూర్ - మార్చి 11:(నవభూమి ప్రతినిధి)** స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ, స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్ , మున్సిపాలిటీలోని అన్ని వార్డుల నందు పారిశుద్ధ్య పనులను పరిశీలించినారు, రోడ్లకు ఇరువైపులా చెత్త కుప్పలులేకుండా,పిచ్చిమొక్కలుపెరగకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, కాళీ ప్రదేశాలలో గార్బేజి ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, సూచించినారు, అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా కిరాణాషాపులు హొటల్స్, రెస్టారెంట్లు లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్, 120 మైక్రోన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ను వాడవద్దని, వివరించినారు, ఈరోజు సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా, దుందిగల్ మున్సిపల్ పరిధిలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు. ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హొటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది. అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్ , మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య,రామచందర్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. మంగళవారం దుందిగల్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ వి సాయినాథ్ , ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ని పరిశీలించినారు, ముఖ్యంగా మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసుకున్న వారికి గవర్నమెంట్ 25% రాయితీస్తుందని ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సూచించినారు, అదేవిధంగా హెల్ప్ డెస్క్ వచ్చిన వారికి వారి వివరాలు కనుక్కొని, వారి సమస్యను పరిష్కరించి ఎల్ఆర్ఎస్ కట్టే విధంగా చూడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , మేనేజర్ బి లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు










# కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితం

■ టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం

■ ఖైత్లాపూర్‌లోని చీర్స్ ఫౌండేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**కూకట్‌పల్లి, మార్చి 11, (నవభూమి ప్రతినిధి) :** పురుషుల తోపాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుందని, కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయనతో పాటు కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం లు పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మహిళలపై హింసను నిలువరిద్దాం..వారిని ఎదగనిద్దాం..ప్రోత్సహిద్దాం.. హక్కులను కాపాడుదాం..రక్షణగా నిలబడుదామన్నారు. మానసికంగా పరిపూర్ణ ఆరోగ్యాంగా ఉండడం ద్వారా కోరుకున్న రంగంలో చక్కటి అభివృద్ధి సాధించవచ్చున్నారు. శక్తి స్వరూపిణి స్త్రీ.. బహుకృత రూపిణి స్త్రీ.. బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్న రూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని, అది సత్యమన్నారు. స్త్రీలను గౌరవించే చోట శాంతి సౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం మన్నారు. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆరోగ్యనిస్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు..అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం.. ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పేడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా ఉపాధక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఎఎంసీ డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

